indiavidya.com

ఇన్విజిలేటర్లు స్పష్టంగా చెప్పిన తర్వాతే ఈ ప్రశ్నపత్రాన్ని తెరవాలి.

CODE : XXXXXXXXXXXX

# పేపర్–1

## (స్క్రీనింగ్ టెస్ట్)

సమయం : గంటన్నర | మార్కులు : 100

హాల్‌టికెట్ నం. :

**XX**

## సూచనలు

1. మీకు అందజేసిన ప్రశ్నపత్రం సరిగ్గా ఉందో, లేదో పరీక్ష ప్రారంభానికి ముందే సరిచూసుకోండి. ఏదైనా పేజీ కానీ ప్రశ్న కానీ అచ్చు కాకపోతే మీకు వచ్చిన ప్రశ్నపత్రాన్ని ఇన్విజిలేటర్‌కి ఇచ్చి మరొక దానిని తీసుకోండి.
2. మీకు అందజేసిన ప్రశ్నపత్రం సిరీస్‌ని ('MM' లేదా 'TV'ని) OMR ఆన్సర్ షీట్‌లోని బాక్సులో రాయండి.
3. మీ హాల్‌టికెట్ నంబర్‌ని ఈ ప్రశ్నపత్రంలో సూచించిన బాక్స్‌లో రాయండి. ఈ ప్రశ్నపత్రంపై హాల్‌టికెట్ నంబర్ మినహా మరేమీ రాయకూడదు.
4. ఇందులో మొత్తం 100 ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు ఎ, బి, సి, డి ల రూపంలో నాలుగు జవాబులున్నాయి. మీకు సరైనది అనిపించిన ఒకే ఒక్క సమాధానాన్ని మాత్రమే ఎంపిక చేసుకోండి. (ఒకటి కంటే ఎక్కువ జవాబులు సరైనవనిపిస్తే వాటిలో అన్నిటికన్నా కచ్చితమైన సమాధానాన్ని మాత్రమే ఎంచుకోండి.)
5. ప్రశ్నపత్రంలోని ప్రశ్నల్ని చదువుతూ... మీకు అందజేసిన OMR ఆన్సర్ షీట్‌లో సమాధానాలు గుర్తించండి. సమాధానాలు గుర్తించే ముందు OMR షీట్‌లో ఉన్న సూచనలన్నీ చదవండి.
6. **తప్పు సమాధానాలకు మార్కుల కోత ఉంటుంది. ప్రతి నాలుగు తప్పు జవాబులకు ఒక మైనస్ మార్కు.**
7. పరీక్ష రాసిన అనంతరం OMR ఆన్సర్ షీట్‌ని విధిగా ఇన్విజిలేటర్‌కు అందజేయాలి. ప్రశ్నపత్రాన్ని మీ వెంట తీసుకువెళ్లవచ్చు.

indiavidya.com

**ఈ కింది గద్యభాగాన్ని చదివి 1–10 ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి.**

అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి. అశోకుడు నిర్మించిన మహాబౌద్ధ స్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని కట్టించాడు. క్రీ.శ. 1779లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయరుగా పనిచేసిన కల్నల్ కాలిన్ మెకంజీ అమరావతి శివారు ప్రాంతంలో ఉన్న దీపాలదిన్నె అని పిలిచే మట్టి దిబ్బ దగ్గర చెల్లాచెదురుగా పడిఉన్న అద్భుత శిల్పసంపదను గుర్తించాడు. అమరావతి స్తూపం సమున్నత దశలో ఉన్నప్పుడు ఇక్కడి బౌద్ధభిక్షువులు ప్రతి రోజూ అక్కడ వేలాదిగా దీపాలను వెలిగించేవారట. అందువల్ల ఈ ప్రదేశానికి దీపాలదిన్నె అనే పేరు వచ్చింది. బుద్ధుడి జీవిత ఘట్టాలను శిల్పాలుగా మలచడానికి వితరణ చేసిన వారి పేర్లు శాసనాల్లో లిఖించారు. ఒక చర్మకారుడు పూర్ణ కుంభశిల్పాన్ని తనవంతుగా దీపాలదిన్నెపై చెక్కించాడు. అనాదరణకు గురైన ఆ శిల్పసంపద మెకంజీని ఆకర్షించింది. దాని గురించి ఆంగ్లప్రభుత్వానికి తెలియజేశాడు.

ధరణికోటలో గొప్ప బౌద్ధ విశ్వవిద్యాలయం ఉండేది. దానికి ధాన్యకటక విద్యాలయం, శ్రీపర్వత విద్యాలయం అనే పేర్లు కూడా ఉండేవి. అనేక దేశాల విద్యార్థులు అక్కడికి వచ్చి విద్యార్జన చేసేవారు. ఈ విశ్వవిద్యాలయంలో 7700 మంది బౌద్ధభిక్షువులు ఉండేవారట. ఇందులో ధర్మశాస్త్రం, రాజనీతి, సాహిత్యం, వైద్యం, రస, రసాయన, వృక్ష, లోహశాస్త్రాలు బోధనాంశాలుగా ఉండేవి. నందికొండలో 1500 గదుల గల ఆరామాల్లో ఎక్కువ భాగం వివిధ శాస్త్ర గ్రంథాలతో నిండి ఉండేవని, ఆచార్య బుద్ధఘోషుడు, ఆర్యదేవుడు, ధర్మకీర్తి మొదలైన తత్త్వవేత్తలు ఇక్కడ బోధనలు చేసేవారని, క్రీ.శ. 640లో ఈ ప్రాంతాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు హ్యూయాన్‌త్సాంగ్ తన రచనల్లో తెలియజేశారు.

1. దీపాలదిన్నెకు ఆ పేరు ఎలా వచ్చింది?
   ఎ) బుద్ధుడు అక్కడ దీపాలు వెలిగించడం వల్ల
   బి) స్థానికులు రోజూ దీపారాధన చేస్తుండటం వల్ల
   సి) బౌద్ధభిక్షువులు ఒకప్పుడు అక్కడ దీపాలు వెలిగించడం వల్ల
   డి) ఎత్తుగా ఉన్న ఆ ప్రాంతంలో దీపాల స్తంభాలు ఉండటం వల్ల
2. పూర్ణకుంభ శిల్పం ఎవరిది?
   ఎ) బుద్ధుడు  బి) బౌద్ధభిక్షువు
   సి) మెకంజీ  డి) చర్మకారుడు
3. కల్నల్ కాలిన్ మెకంజీ ఏమి చేశాడు?
   ఎ) దీపాల దిన్నెను సర్వేచేశాడు
   బి) శిల్పాలకు మరమ్మతులు చేయించాడు
   సి) శిల్పాలను బ్రిటన్ మ్యూజియానికి తరలించాడు
   డి) ఆంగ్ల ప్రభుత్వానికి శిల్పాల గురించి తెలియజేశాడు
4. కాణాచి అంటే ఏమిటి?
   ఎ) దుకాణం  బి) ప్రదర్శన
   సి) ప్రసిద్ధం  డి) శిక్షణ కేంద్రం
5. మహాప్రాకారాన్ని ఎవరు నిర్మించారు?
   ఎ) అశోకుడు  బి) నాగార్జునుడు
   సి) మెకంజీ  డి) చర్మకారుడు
6. ధాన్యకటక విద్యాలయానికి మరో పేరు ఏమిటి?
   ఎ) అమరావతి విద్యాలయం
   బి) మహాబౌద్ధ విద్యాలయం
   సి) బౌద్ధభిక్షువుల విద్యాలయం
   డి) శ్రీపర్వత విద్యాలయం
7. ధరణికోటలోని విశ్వవిద్యాలయానికి విద్యార్థులు ఎక్కడి నుంచి వచ్చేవారు?
   ఎ) పలు దేశాలు  బి) నేపాల్
   సి) టిబెట్  డి) ఉత్తర భారతదేశం
8. ఈ విశ్వవిద్యాలయంలో ఎంతమంది బౌద్ధభిక్షువులు ఉండేవారు?
   ఎ) 7770  బి) 7700  సి) 7007  డి) 7070
9. ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది వాటిలో శ్రీపర్వత విద్యాలయంలో బోధించని అంశం ఏది?
   ఎ) ధర్మశాస్త్రం  బి) రాజనీతి
   సి) గణితం  డి) పైవన్నీ
10. ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది వారిలో ఎవరు ధాన్యకటక విద్యాలయంలో బోధనలు చేయలేదు?
   ఎ) ఆచార్య నాగార్జునుడు బి) ఆచార్య బుద్ధఘోషుడు
   సి) ధర్మకీర్తి  డి) ఆర్యదేవుడు

**ఈ కింది వాటిలో తప్పులు లేని వాక్యాలను గుర్తించండి.**

11. ఎ) అతడు శాఖాహారాన్ని ఇష్టపడతాడు
   బి) ఆత్మప్రబోధం మేరకు ఓటు వేశారు
   సి) అతడు యధాప్రకారం ఆలశ్యంగా వచ్చాడు
   డి) ఆమె ద్రుక్పథం సరైనదే
12. ఎ) అతడు తన ఆస్థినంతా షేర్లలో పోగోట్టుకున్నాడు
   బి) అతడు నైరాస్యంలో ఉన్నాడు
   సి) అక్కడ అంతా సశ్యశ్యామలంగా ఉంది
   డి) శ్రీనాథుడు అవసాన దశలో కష్టాలు పడ్డాడు
13. ఎ) అతడు, నేను వెళ్లాను బి) నేను, అతడు వెళ్లాడు
   సి) అతడు, నేను వెళ్లాడు డి) అతడు, నేను వెళ్లాం

indiavidya.com

14. ఎ) లారీ, జీపు ఢీకొని ముగ్గురు గాయపడగా, ఇద్దరు క్షతగాత్రులయ్యారు.
    బి) నిందితులు న్యాయస్థానంలో హాజరు కావాలని హైకోర్టు విన్నవించింది.
    సి) తుదివరకు కష్టపడిన వారినే విజయం వరించింది.
    డి) వేసవిలో తాగునీరు అందకపోవడంతో నేతలు ఇబ్బందులు పడుతున్నారు.
15. ఎ) పరుగుపందెంలో అతడు పిక్కబలం చూపాడు
    బి) యుద్ధంలో అతడు ధైర్యంగా వెన్నుచూపాడు
    సి) అతడి గెలుపు అజరామరణం
    డి) ఆ విజయంతో అతడి కీర్తి తారస్థాయికి చేరింది
16. ఎ) అక్షితలు జల్లి వారిని దీవించారు
    బి) అతడి యౌవనం అంతా పేదరికంలో గడిచింది.
    సి) ఆయనను లోకబాంధువుడు అని ఆరాధిస్తారు
    డి) ఆమె లావన్యాన్ని చూసి అతడు మోహించాడు
17. ఎ) వారి మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి
    బి) ఆమెకు ఆ విజయం యాద్రుచ్చికంగా లభించింది
    సి) ఆ రౌద్రమూర్తి విగ్రహం భయాన్ని కలిగించింది
    డి) రాజు మందిమార్బలంతో తరలి వచ్చాడు
18. ఎ) ప్రవాశభారతీయ దినం ఘనంగా నిర్వహించారు
    బి) ఎన్నిసార్లు చెప్పినా రాహుల్ తప్పులు పునరావృత్తం చేస్తూనే ఉన్నాడు
    సి) పిల్లలకు పౌష్టికాహారం అందించాలి
    డి) రెవెన్యూ అధికారులు పహానీలు జారీ చేస్తారు
19. ఎ) కీచకుడు పాషాన హృదయం కలిగిన వాడు
    బి) ఆ ఇల్లు ఆమెకు బందిఖానా
    సి) ఆలయానికి వెళ్లినప్పుడు ప్రదక్షినాలు చేయాలి
    డి) కళాశాల ప్రిన్సుపాల్ విద్యార్థులను మందలించారు
20. ఎ) రాముడి పాధుకలకు భరతుడు పూజలు చేశాడు
    బి) శివుడిని మెప్పించి అర్జునుడు పాసుపతాన్ని సాధించాడు
    సి) మధ్యదళారుల మాటలు విని రైతులు మోసపోయారు
    డి) బండారం బయట పడటంతో అతడు తోకముడిచాడు

**ఈ కింది పదాలకు సరైన అర్థాలు గుర్తించండి.**

21. అసురులు
    ఎ) యక్షులు బి) దేవతలు సి) పాములు డి) రాక్షసులు
22. గుప్తం
    ఎ) రహస్యం బి) విజయం సి) ఆలస్యం డి) బహిరంగం
23. ఉపద్రవం
    ఎ) ద్రావణం
    బి) ప్రమాదం
    సి) ఒక ద్రవం నుంచి తయారయ్యే మరో ద్రవం
    డి) పానీయం
24. వాటిక
    ఎ) పట్టణం బి) ఇల్లు సి) వీధి డి) దేశం
25. దివి
    ఎ) భువి బి) భూమి సి) నింగి డి) జలధి

**ఈ కింది ప్రశ్నల్లో అక్షరదోషం లేని పదాన్ని గుర్తించండి.**

26. ఎ) భూబాగోతం బి) భూబాగోతం
    సి) బూబూభాగోతం డి) భూభాఘోతం
27. ఎ) మలయాళం బి) మళయాలం
    సి) మళయాళం డి) మలయాలం
28. ఎ) శృతి బి) సృతి సి) శ్రుతి డి) స్రుతి
29. ఎ) వెళ్లడించు బి) వెళ్లఢించు
    సి) వెల్లడించు డి) వెల్లఢించు
30. ఎ) శాకాహారం బి) శాఖాహారం
    సి) శాఖాహరం డి) శాకాహరం

**ఈ కింది సామెతలకు సరైన అర్థాన్ని గుర్తించండి.**

31. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు
    ఎ) కొండరాళ్ల మధ్య ఉన్న ఎలుకను పట్టుదలతో పట్టుకున్నట్లు
    బి) పెద్ద ప్రయత్నం చేసి చిన్న ఫలితాన్ని సాధించినట్లు
    సి) సూక్ష్మస్థాయి నైపుణ్యాన్ని కలిగి ఉన్నట్లు
    డి) చిన్న విజయం కోసమైనా పెద్ద ప్రయత్నం చేయాలని చెప్పడం
32. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం
    ఎ) చిన్న సమస్య పరిష్కారానికి కూడా పెద్ద శ్రమ చేయాలి
    బి) పిట్ట చిన్నదైనా పెద్ద కర్రతోనే కొట్టి తరమాలి
    సి) అవసరం లేని చోట అధిక బలాన్ని ప్రదర్శించడం
    డి) పిచ్చుకను గురితప్పకుండా కొట్టగలగడం
33. పిట్ట కొంచెం కూత ఘనం
    ఎ) చిన్నగా ఉన్న పిట్టలు కూడా పెద్దగా అరవడం
    బి) చిన్న వయసులోనే పాటలు పాడటం
    సి) పిట్టలు చిన్నగా అరిచినా బాగా శబ్దం రావడం
    డి) చూడటానికి చిన్నగా ఉన్నా స్థాయికి మించి ప్రతిభను ప్రదర్శించడం
34. గతిలేక గాడిద కాళ్లు పట్టుకున్నట్లు

ఎ) తప్పని పరిస్థితుల్లో గాడిద కాళ్లు పట్టుకోవడం
బి) ఏమీ చేయలేని స్థితిలో ఎవరో ఒకరిని ఆశ్రయించడం
సి) వృత్తిలో భాగంగా గాడిద కాళ్లు పట్టాల్సి రావడం
డి) అన్నీ ఉన్నా ఏమీ లేదని పైకి చెప్పడం

**35.** ఆవులిస్తే పేగులు లెక్కపెట్టినట్లు
ఎ) చిన్న ఆధారంతో విషయాన్ని పసిగట్టడం
బి) ప్రతి అంశాన్ని తీవ్రంగా పరిశోధించడం
సి) రహస్యాన్ని కనిపెట్టడం
డి) పోషించుకోమని ఆవులను ఇస్తే చంపేయడం

**ఈ కింది నుడికారాలకు తగిన అర్థాలను గుర్తించండి.**

**36.** నిమ్మకు నీరెత్తినట్లు
ఎ) నిమ్మతోటకు బాగా నీరు పెట్టి పెంచడం
బి) ప్రతి పనిలోనూ చురుగ్గా వ్యవహరించడం
సి) ఏం జరిగినా పట్టనట్లు ఉండడం
డి) ఒక పనిలో మంచి ఫలితాన్ని పొందడం

**37.** కబంధ హస్తాలు
ఎ) బలమైన చేతులు బి) విడిపించుకోలేని బంధనం
సి) పెద్ద పొడవైన చేతులు డి) రక్షణ ఇచ్చే బంధనం

**38.** కంటికి రెప్పలాగా
ఎ) కంటిలోకి దుమ్ముపోకుండా ఏర్పాటు చేసే రక్షణ
బి) కంటికి దెబ్బతగలకుండా చూసుకోవడం
సి) సున్నితంగా ఉండి తేలిగ్గా ప్రమాదానికి గురికావడం
డి) జాగ్రత్తగా చూసుకోవడం

**39.** ఆరంభ శూరత్వం
ఎ) మొదటి నుంచి మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించడం
బి) పుట్టుకతోనూ శూరత్వాన్ని కలిగి ఉండటం
సి) మొదట్లో గొప్పగా ఉండి తర్వాత లేకపోవడం
డి) దేన్నైనా గొప్పగా ప్రారంభించడం

**40.** కాలికి బుద్ధి చెప్పు
ఎ) పరుగులెత్తడం బి) కోపంతో తన్నడం
సి) కాలికి దెబ్బతగిలితే చికిత్స చేయడం
డి) మెల్లగా నడవడం

**Directions (Qs. 41 to 50): Read the passage carefully and choose the best answer to each question out of the four alternatives.**

As soon as Japan entered the war, Subhas Chandra Bose received a call from Rash Behari Bose, the veteran revolutionary who had settled down in Japan and had organised the Indians in South-East Asia to work for India's freedom, under the Indian Independence League. Subhas left Germany in a German U-boat for Madagascar, where he was transferred to a Japanese submarine. He arrived in Tokyo, met General Tojo, the Japanese Prime Minister, and persuaded him to issue a declaration promising full Independence to India in case Japan defeated Britain. Reaching Singapore, he took over the leadership of the Indian Independence movement and set up a provisional Government of Free India which was recognised immediately by Japan, Germany, Italy, Burma, Thailand, Nationalist China and the Philippines.

Thus began the most glorious chapter in the life of Subhas Chandra Bose. He displayed tremendous energy and organisational skill in recruiting, training and financing the Indian National Army. The Indian soldiers and civilians in South-East Asia at once declared their allegiance to him and began to call him 'Netaji'. He gave them the inspiring call of 'Jai Hind' and 'Dilli Chalo'.

**41.** Who declared that India will get full Independence in the event of Japan defeating Britain in the World War II?
ఎ) Rash Behari Bose బి) Japanese King
సి) Japanese Prime Minister
డి) Subhas Chandra Bose

**42.** Who was Rash Behari Bose?
ఎ) A Bengali Civil Servant బి) A radical leader
సి) A veteran bureaucrat డి) A British citizen

**43.** How did Subhas Chandra Bose reach Japan?
ఎ) First he took a U-boat until Madagascar and then a submarine.
బి) By land.
సి) In a Japanese U-boat and then in a German submarine.
డి) In a German aircraft and then in a Japanese submarine via Madagascar.

**44.** Who established Indian Independence League?
ఎ) General Tojo బి) Adolf Hitler
సి) Subhas Chandra Bose డి) Rash Behari Bose

**45.** What was the most glorious chapter in 'Netaji' Bose's Life?
ఎ) Organization of the Indian National Army
బి) Organization of the Indian Independence League
సి) Collaboration with the Germans
డి) Collaboration with the Japanese

**46.** Who became the head of the Provisional

indiavidya.com

Government of Free India?
ఎ) Rash Behari Bose బి) Mahatma Gandhi
సి) General Tojo డి) Subhas Chandra Bose

**47.** Where was the Provisional Government of Free India headquartered?
ఎ) India బి) Singapore సి) Tokyo డి) Germany

**48.** Which of the following countries did not recognize the Provisional Government of Free India?
ఎ) Britain బి) Thailand సి) Japan డి) Germany

**49.** Name the slogan associated with Subhas Chandra Bose?
ఎ) Quit India బి) Jai Jawan Jai Kisan
సి) Dilli Chalo డి) Garibi Hatao

**50.** What triggered a collaboration between the Japanese and Subhas Chandra Bose?
ఎ) Japanese entry in the World War
బి) Rash Behari Bose's suggestion
సి) Germany's unwillingness
డి) Japanese intolerance

**ఈ కింది ఆంగ్ల వాక్యాలకు సరైన తెలుగు అర్థాలను గుర్తించండి.**

**51.** He lives farther away from his hometown.
ఎ) తన ఇల్లు ఉన్న ఊరికి అతడు కొద్ది దూరంలో ఉన్నాడు.
బి) అతడు తన సొంత ఊరికి కొద్ది దూరంలో ఉన్నాడు.
సి) తన ఇల్లు ఉన్న ఊరికి అతడు చాలా దూరంలో ఉన్నాడు.
డి) అతడు తన సొంత ఊరికి చాలా దూరంలో ఉన్నాడు.

**52.** Don't persuade him to do that job.
ఎ) అతడికి ఆ పని చేయమని చెప్పవద్దు.
బి) అతడిని ఆ పని చేయమని బతిమాలుకోవద్దు.
సి) అతడిని ఆ పని చేయమని బలవంత పెట్టవద్దు.
డి) అతడిని ఆ పని చేయడానికి నియమించవద్దు.

**53.** Will you please bring me the chair?
ఎ) దయచేసి నాకు కూడా అలాంటి కుర్చీ కొనితెస్తారా?
బి) దయచేసి కుర్చీ తెస్తారా?
సి) అక్కడ ఉన్న నా కుర్చీ దయచేసి తెస్తారా?
డి) దయచేసి ఈ కుర్చీలో కూర్చోవచ్చా?

**54.** The rate of this article includes tax.
ఎ) ఆ వస్తువు ఖరీదులో పన్ను కూడా కలిసి ఉంది.
బి) ఆ వస్తువు ఖరీదుకి పన్ను కలపాల్సి ఉంది.
సి) పన్ను కలిపితే ఆ వస్తువు ఖరీదు ఎక్కువ.
డి) ఆ వస్తువు ఖరీదు కంటే పన్ను ఎక్కువగా ఉంది.

**55.** There is only cash transaction in that shop.
ఎ) ఆ షాపులో డబ్బుతోనే లావాదేవీలు జరుగుతాయి.
బి) ఆ షాపులో కేవలం డబ్బుకి సంబంధించిన లావాదేవీలు జరుగుతాయి.
సి) ఆ షాపులో డబ్బు మారక లావాదేవీలు జరుగుతాయి.
డి) ఆ షాపులో డబ్బుకే వస్తువులు అమ్ముతారు.

**56.** Ravi is worried about his son's behaviour.
ఎ) తన కుమారుడి భవిష్యత్తు ప్రవర్తన పట్ల రవి కలత చెందుతున్నాడు.
బి) రవి కలత ప్రవర్తన వల్ల అతడి కుమారుడు ఇబ్బంది పడుతున్నాడు.
సి) రవి, అతడి కుమారుడి ప్రవర్తన కలత పరిచేదిగా ఉంది.
డి) తన కుమారుడి ప్రవర్తన గురించి రవి కలత చెందుతున్నాడు.

**57.** As he was uninterested, he did not complete the work.
ఎ) అతడు పని పూర్తి చేయకపోవడంతో దాని పట్ల ఆసక్తి పోయింది.
బి) ఆసక్తి లేకపోవడంతో అతడు ఆ పనిని పూర్తి చేయలేదు.
సి) ఆసక్తిలేదని చెప్పినా ఆ పనిఅతడికే అప్పగించడంతో పూర్తికాలేదు.
డి) ఆసక్తిలేని పని పూర్తిచేయనని అతడు చెప్పాడు.

**58.** Please wait awhile for me.
ఎ) నా కోసం కొంచెంసేపు వేచి ఉండు.
బి) నా కోసం దారిలో వేచి ఉండు.
సి) నాకోసం ఆలస్యమైనా వేచి ఉండు.
డి) నేను వెళ్లే వరకు కొద్దిగా వేచి ఉండు.

**59.** My friend is studying economics.
ఎ) నా స్నేహితుడు ఆర్థిక విషయాలపై పరిశోధన చేస్తున్నాడు.
బి) నా స్నేహితుడు ఆర్థికశాస్త్రం చదివేశాడు.
సి) నా స్నేహితుడు ఆర్థికశాస్త్రం చదువుతున్నాడు.
డి) నా స్నేహితుడు తనకు మిగిలిపోయిన ఆర్థశాస్త్రం సబ్జెక్టు చదువుతున్నాడు.

**60.** He owns two acres of land.
ఎ) అతడికి రెండు ఎకరాల సొంత భూమి ఉంది.
బి) అతడు రెండు ఎకరాల భూమిని సొంతం చేసుకున్నాడు.
సి) రెండు ఎకరాల భూమిని అతడు సొంతం

indiavidya.com

చేసుకోవాలనుకుంటున్నాడు.

డి) ఒకప్పుడు అతడికి రెండు ఎకరాల భూమి ఉండేది.

**ఈ కింది ఆంగ్ల పదాలకు తెలుగు అర్థాలను గుర్తించండి.**

61. Eager

ఎ) ఒక చెవి పరికరం

బి) కుతూహలం

సి) చెవికి ఇంపైన

డి) అనాసక్తి

62. admirable

ఎ) ప్రశంసనీయమైన

బి) ప్రవేశార్హత కలిగిన

సి) పాలించదగిన

డి) ప్రవేశించ తగిన

63. industrious

ఎ) పరిశ్రమలతో నిండిన బి) శ్రమతో కూడిన

సి) కష్టపడి పనిచేయు డి) పారిశ్రామిక

64. vacation

ఎ) ఖాళీప్రదేశం

బి) టీకాలు వేయడం

సి) సందర్భం కాని

డి) సెలవులు

65. sight

ఎ) స్థలం బి) వీక్షణశక్తి

సి) నిట్టూర్పు డి) అమ్మాయి వెంటపడు

66. bread and butter

ఎ) వెన్నతో కూడిన రొట్టె బి) పాశ్చాత్యుల వంటకం

సి) ఒక రకం అల్పాహారం డి) రాబడికి ఆధారం

67. cock and bull story

ఎ) కోడిపుంజు, ఎద్దు కథ బి) కట్టుకథ

సి) పక్షులు, జంతువుల కథలు డి) వాస్తవ కథ

68. by hook or crook

ఎ) ఏదో విధంగా బి) అన్ని విధాలుగా

సి) చెప్పిన విధంగా డి) కనిపెట్టిన విధంగా

69. once in a blue moon

ఎ) పదిహేను రోజులకు ఒకసారి

బి) నిండు పౌర్ణమి రోజున

సి) అరుదుగా

డి) తరచుగా

70. paper tiger

ఎ) పైకి గాంభీర్యం లోపల పిరికితనం

బి) కాగితంతో చేసిన పులి

సి) పైకి పిరికితనం లోపల మొండితనం

డి) ఎక్కువ రచనలు చేసిన రచయిత

71. సింగపూర్ తొలి మహిళా అధ్యక్షురాలిగా 2017 సెప్టెంబరు 13న ఎవరు ఎంపికయ్యారు?

ఎ) చెంగ్‌లీ హుయి బి) ఫాతిమా బింతే అబ్దుల్

సి) హాలిమా యాకోబ్ డి) ఇంతాన్ అజూర మోక్తర్

72. ఏ దేశానికి అత్యాధునిక టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ (థాడ్) క్షిపణి రక్షణ వ్యవస్థను అమెరికా ప్రభుత్వం అమ్మకానికి 2017 అక్టోబరులో ఆమోదం తెలిపింది?

ఎ) ఉత్తర కొరియా బి) భారత్

సి) సౌదీ అరేబియా డి) చైనా

73. స్వామి వివేకానంద షికాగోలో సర్వమత సమ్మేళనంలో ప్రసంగించి 2017 సెప్టెంబరు 11 నాటికి ఏన్నేళ్లు పూర్తయ్యాయి?

ఎ) 150 బి) 120 సి) 100 డి) 125

74. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రపంచంలో ఎంత శాతం పాలను భారతదేశం ఉత్పత్తి చేస్తోంది?

ఎ) 12% బి) 15% సి) 19% డి) 25%

75. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో ఇచ్చే 'ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫీషియెంట్ యూనిట్' పురస్కారాన్ని ఏ అంతర్జాతీయ విమానాశ్రయం గెల్చుకుంది?

ఎ) బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం

బి) కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం

సి) గోవా అంతర్జాతీయ విమానాశ్రయం

డి) రాజీవ్‌గాంధీ విమానాశ్రయం, హైదరాబాద్

76. మానవ హక్కుల కోసం పోరాటం చేసే మహిళలకు అంతర్జాతీయ స్థాయిలో అందించే ప్రతిష్ఠాత్మక 'ఆనా పోలిత్కో వాస్కాయ' పురస్కారాన్ని ఎవరికి ప్రకటించారు?

ఎ) గౌరీ లంకేష్ (భారత్)

బి) గులాలి ఇస్మాయిల్ (పాకిస్థాన్)

సి) మలాలా యూసఫ్ జాయ్ (పాకిస్థాన్)

డి) గౌరీ లంకేష్ (భారత్), గులాలి ఇస్మాయిల్ (పాకిస్థాన్)

77. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలో జీఎస్‌టీ మండలి 21వ సమావేశాన్ని 2017 సెప్టెంబరు 9న ఎక్కడ నిర్వహించారు?

ఎ) హైదరాబాద్ బి) జైపూర్ సి) ఢిల్లీ డి) ముంబయి

indiavidya.com

**78.** 2016-17 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఎఫ్‌డీఐ మొత్తం ఎంత?
ఎ) 33.3 బిలియన్ డాలర్లు
బి) 43.3 బిలియన్ డాలర్లు
సి) 53.3 బిలియన్ డాలర్లు
డి) 63.3 బిలియన్ డాలర్లు

**79.** 'కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదక ద్రవ్యాల జాతీయ అకాడమీ' (నాసిన్) ఎక్కడ ఉంది?
ఎ) లఖ్‌నవూ బి) కోల్‌కతా
సి) ఫరీదాబాద్ డి) కాన్పూర్

**80.** ప్రఖ్యాత బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ 2017 అక్టోబరు 1న ఎక్కడ ప్రారంభమైంది?
ఎ) గుంటూరు బి) ఒంగోలు
సి) కర్నూలు డి) నెల్లూరు

**81.** 'చంద్రన్న పెళ్లి కానుక' పథకం ద్వారా రాష్ట్రంలోని బీసీల్లోని పేదలకు ఒక్కో జంటకు ఎంత చొప్పున ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది?
ఎ) రూ. 10 వేలు బి) రూ. 20 వేలు
సి) రూ. 30 వేలు డి) రూ. 40 వేలు

**82.** 'ఇండియన్ ఫిల్మ్ మేకింగ్ ప్రాజెక్టు 2017'లో భాగంగా తెలంగాణలోని ఏ నగరానికి చెందిన వారాల అన్వేష్ తీసిన వీడియోకు 'సిల్వర్ ఫిల్మ్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కింది?
ఎ) వరంగల్ బి) మెదక్
సి) నల్గొండ డి) కరీంనగర్

**83.** ప్రముఖ జానపద కళాకారుడు తండ భిక్షం (106) 2017 అక్టోబరు 1న ఏ జిల్లాలో మరణించారు?
ఎ) మెదక్ బి) మహబూబ్‌నగర్
సి) నల్గొండ డి) ఆదిలాబాద్

**84.** ప్రపంచంలో ట్విటర్‌లో అత్యధికులు అనుసరించే వ్యక్తిగా 2017 అక్టోబరు నాటికి ఎవరు అగ్రస్థానంలో నిలిచారు?
ఎ) నరేంద్రమోదీ బి) పోప్‌ఫ్రాన్సిస్
సి) డోనాల్డ్ ట్రంప్ డి) పుతిన్

**85.** ఈకింది వారిలో భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ ఎవరు?


ఎ)

బి)

సి)


డి)

**86.** ప్రపంచ ఆర్థిక మండలి (డబ్ల్యుఈఎఫ్), భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సంయుక్తంగా 2017 అక్టోబరులో ప్రపంచ ఆర్థిక సదస్సును ఎక్కడ నిర్వహించాయి?
ఎ) ముంబయి బి) కోల్‌కతా
సి) హైదరాబాద్ డి) దిల్లీ

**87.** ప్రపంచ తపాలా దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?
ఎ) అక్టోబరు 6 బి) అక్టోబరు 7
సి) అక్టోబరు 8 డి) అక్టోబరు 9

**88.** అవసరమైన ఔషధాలతో కూడిన కోడిగుడ్లను ఉత్పత్తి చేసే సరికొత్త విధానాన్ని ఇటీవల ఏ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?
ఎ) జపాన్ బి) చైనా సి) అమెరికా డి) జర్మనీ

**89.** రాజ్యసభ నూతన సెక్రటరీ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) దేశ్ దీపక్ వర్మ బి) దీపక్ మిశ్రా
సి) సయ్యద్ డి) అనిల్ కుమార్

**90.** జాతీయ నూతన విద్యా విధానం తుది ముసాయిదా రూపకల్పనకు ఎవరి నేతృత్వంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కమిటీని ఏర్పాటు చేసింది?
ఎ) కె.కస్తూరి రంగన్ బి) గిరిధర్ మాలవీలయ
సి) రాజీవ్ శుక్లా డి) ఎవరూ కాదు

**91.** నేపాల్ పార్లమెంట్‌ను ఏమంటారు?
ఎ) నేషనల్ అసెంబ్లీ బి) నేషనల్ కాంగ్రెస్
సి) నేషనల్ పంచాయత్
డి) నేషనల్ డెమోక్రటిక్ కాంగ్రెస్

**92.** భారత రాజ్యాంగం ప్రకారం అత్యవసర పరిస్థితులు ఎన్ని రకాలు?
ఎ) 4 బి) 3 సి) 5 డి) 6

**93.** ప్రమిదలోని నూనె తనంతట తాను పైకి ఎగబాకి మండటానికి కారణం ఏమిటి?
ఎ) కేశనాళికీయత బి) డాప్లర్ ప్రభావం
సి) మంటకు నూనెను ఆకర్షించే శక్తి ఉండటం
డి) దూది వత్తి ఏటవాలుగా ఉండటం

**94.** గాంధీజీ మన దేశంలో మొదట చేపట్టిన పెద్ద ఉద్యమం ఏది?
ఎ) సత్యాగ్రహం బి) సహాయనిరాకరణ
సి) చంపారన్ డి) దండియాత్ర

indiavidya.com

95. మనిషిలో అతి గట్టిదైన భాగం ఏది?
ఎ) తొడ ఎముక బి) కపాలం
సి) ఎనామిల్ డి) భుజం ఎముక

96. 'మై కంట్రీ మై లైఫ్' ఎవరి రచన?
ఎ) వాజ్‌పేయి బి) అబ్దుల్ కలాం
సి) నరేంద్రమోదీ డి) ఎల్.కె. అద్వానీ

97. 'కామన్ మ్యాన్' కార్టూన్‌ను ఎవరు సృష్టించారు?
ఎ) ఆర్.కె. లక్ష్మణ్ బి) బాపు
సి) మోహన్ డి) శంకర్

98. 'మాతృభూమి' అనే ప్రసిద్ధ పత్రిక ఏ భాషలో వెలువడుతుంది?
ఎ) తెలుగు బి) హిందీ
సి) కన్నడ డి) మలయాళం

99. కింది వారిలో 'ద హిందూ' ఎడిటర్ ఎవరు?
ఎ) ఎన్. రామ్ బి) ముకుంద్ పద్మనాభన్
సి) అరుణ్‌శౌరి డి) శేఖర్ గుప్తా

100. అహ్మదాబాద్ ఏ నది ఒడ్డున ఉంది?
ఎ) గోమతి బి) సబర్మతి
సి) మహానది డి) యమున

★ ★ ★

indiavidya.com

CODE: XXXXXXXXXXXXXX

# పేపర్–2

## అనువాదం (మల్టీమీడియా)

సమయం: రెండు గంటలు మార్కులు: 60

I. ఈ వార్తను తెలుగులోకి తర్జుమా చేయండి 1x20= 20 మార్కులు

## An opulent wedding that wasn't in the least taxing

A dazzling array of diamonds, massive ornate replicas of elephants befitting grand Dasara celebrations and rows of luxury cars decorated with the priciest of orchids waiting outside the main hall.

It was an expensive wedding in Bengaluru, and it stood out in the present cash-strapped times.

The wedding of Brahmani, daughter of mining baron and former BJP Minister G.Janardhan Reddy with Rajeev Reddy, a Hyderabad - based businessman, on Wednesday, was surreal. A few streets away, people were lining up outside banks hoping to get a few scarce 100-rupee notes.

Outside the palatial air-conditioned wedding hall stood a black Rolls Royce. After the glittering ceremony, lunch for non-VIP guests was served in a separate hall in traditional banana-leaf style, with a 50-item menu, while the VIPs had a more lavish spread of 100 items, a member of the gourmet team said.

The day witnessed a steady stream of VIPs among the 50,000 guests at the event - political leaders from the BJP and Congress included.

The opulent wedding has invited sharp criticism. The guests witnessed the ceremony on giant screens in the large hall. The first few rows of seats (leather couches, unlike the chairs for the rest of the crowd) close to the stage were barricaded and reserved for 'VIPs.'

When big names from politics and the film industry arrived, they drew whistles from the visitors.

II. దిగువనున్న నాలుగు వార్తల్ని పదిపన్నెండు వాక్యాల్లో అనువదించండి 4x 10= 40మార్కులు

## Kidambi Srikanth wins French Open Super Series

India's Kidambi Srikanth's dream season continued as he brushed aside the challenge of Japan's Kenta Nishimoto in straight games to win the French Open Super Series men's singles title, in Paris on Sunday. Having already completed a hat-trick of Super Series titles, Srikanth won his fourth title of the season. Srikanth, seeded eight in the tournament, took just 34 minutes to get the better of his Japanese opponent 21-14 21-13 in the summit clash. The win ensured Srikanth, who played his fifth Super Series final this season, bag his second consecutive title in two weeks after winning the Denmark Open in Odense last week. Srikanth, thus, became only fourth men's singles player to win four or more Super Series titles in a calendar year. Going by Srikanth's current form, it was expected to be a one-sided summit clash and it turned out to be one, except for the first few points of the opening game which was a neck-and-neck fight between the two shuttlers.

## Lit fest sees largest turnout to date

Fiction is rarely devoid of reality; the stories novelists tell us are often a reflection of, or a reaction to the society we live in. This was echoed in the sixth edition of the Bangalore Literature Festival that culminated on Sunday. The two-day event, which saw its largest turnout to date — at least 20,000 people in attendance — did not shy away from the issues that Bengaluru and the nation at large are grappling with.

Uneasiness over Aadhaar, the rise of Hindutva, the unchecked menace of trolling; patriotism vs jingoism — the festival offered a platform for people to argue their side of the story.

And unlike previous years, where sessions were marked by hecklers who refused to listen, this time around even the most contentious issues were debated and discussed in a democratic manner.

So when one panelist at the concluding session, 'Nationalism, populism, and the threat to the global liberal order' argued that nationalism is not inborn, but has to inculcated, another quipped that perhaps two drops of nationalism could be administered along with polio drops.

## TDP faces threat of more defections in Telangana

The Telugu Desam Party Telangana State unit appears to be facing the threat of large-scale defections by the party's second rung leaders across the State following the resignation of working president and legislature party leader A. Revanth Reddy from the primary membership of the party.

The TDP-TS, which witnessed migration of 12 of the 15 MLAs in the past three years, is in yet another political crisis with several leaders firming up their decision to desert the party after the exit of Mr. Revanth Reddy.

Party senior leader and former MLA Vem Narender Reddy also left the party along with Mr. Revanth.

The party leadership is said to be in receipt of resignation letters from some of the State executive members from Karimnagar, Nizamabad and Nalgonda and more are said to be in the offing.

Several of these leaders are said to be in favour of following Mr. Revanth Reddy, who is said to be joining the Congress on October 31. Prominent among them are two senior leaders from Nalgonda, close associates of Mr. Revanth, who are likely to attend the meeting convened by the latter on Monday.

## Congress backing separatist voices in Kashmir, says PM

Prime Minister Narendra Modi on Sunday accused the Congress of supporting separatist voices in Jammu and Kashmir, and called it an "insult" to the bravery and sacrifice of soldiers in the Valley. Speaking at a meeting of BJP workers after landing at the HAL Airport in Bengaluru, the Prime Minister asked: "Why are Congress leaders lending their voice to those who wantazaadiin Kashmir? This is an insult to our brave soldiers."

Accusing the Congress of taking a "shameless U-turn" and backing "Kashmiriazaadi," Mr. Modi alleged the party was politicising the sacrifice of soldiers.

"Yesterday's [Saturday's] statement of a Congress leader on Kashmir clearly shows how the party feels on surgical strikes and the bravery of our Army," Mr. Modi said, making it clear that his remarks were a response to former Home Minister P. Chidambaram's comments supporting greater autonomy for Jammu and Kashmir.

Mr. Chidambaram, speaking in Rajkot, Gujarat, on Saturday, had said: "The demand in Kashmir Valley is to respect the letter and spirit of Article 370, that means they want greater autonomy. My interactions in J&K led me to the conclusion that when they ask forazaadi, mostly, I am not saying all... the overwhelming majority, they want autonomy."

★ ★ ★

indiavidya.com

CODE: XXXXXXXXXXXXXX

# పేపర్–3

## వర్తమాన వ్యవహారాలు (మల్టీమీడియా)

సమయం: గంటన్నర | మార్కులు: 40

1. పెద్ద నోట్ల రద్దు నల్లధనాన్ని ఏ మేరకు నిరోధించింది? చర్చించండి.

   *నిడివి: సుమారు 750 పదాలు* **15 మార్కులు**

2. రైతుల స్థితిగతుల్లో మార్పులు రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చేపట్టాల్సిన చర్యలేమిటి? సోదాహరణంగా వివరించండి.

   *నిడివి: సుమారు 750 పదాలు* **15 మార్కులు**

3. సామాజిక మాధ్యమాల విశ్వసనీయత గురించి విశ్లేషించండి

   *నిడివి: సుమారు 350 పదాలు* **5 మార్కులు**

4. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థుల్లో 20 శాతం మాత్రమే తగిన ఉద్యోగాలు పొందడానికి కారణాలేమిటి?

   *నిడివి: సుమారు 350 పదాలు* **5 మార్కులు**

★ ★ ★

indiavidya.com

CODE: XXXXXXXXXXXXXX

# పేపర్–4

## తెలుగు రచన (మల్టీమీడియా)

సమయం: గంటన్నర | మార్కులు: 40

1. ఏదైనా ఒక పండగరోజు స్వగ్రామంలో బంధువులు, ఆప్తమిత్రుల మధ్య మీ దినచర్యను వివరించండి.

   నిడివి సుమారు *750* పదాలు **20 మార్కులు**

2. అమెరికాలో స్థిరపడ్డ మీ బంధువుని స్వదేశానికి తిరిగొచ్చి ఏదైనా పరిశ్రమ స్థాపించమని కోరుతూ లేఖ రాయండి.

   నిడివి సుమారు *750* పదాలు **20 మార్కులు**

★ ★ ★